ఓం

ఎలవర్తి సత్కులాంబుధి
విలసిత సంపూర్ణచంద్రు; విద్వద్వర్యున్
తలచెదను రోశయాభిదు
కళాసమారాధనా వికసిత స్వాంతున్.

అలగుంటూరి శతావధానసభలో నస్మద్వచ: స్ఫూర్తి సం
కలితోద్యత్పటు ధారణా చతురతన్ కన్ గొంచు వాత్సల్యవీ
క్షలు సంధించుచు దీవనంబులిడు దృశ్యప్రాభవంబెల్ల ఉ
జ్జ్వలమై, నేడును మన్మనో జగత్ సాక్షాత్కారమున్ జెందెడిన్.

శ్రీ రోశయ్య సుధీవరేణ్యుని శుభస్ఫీతాంతరంగంబులో
ఆరూఢప్రతిభావిభూషితములై అంగ్లాంధ్ర సాహిత్య వి
ద్యారంజత్ కవనైక శిల్ప కలనా ధౌరేయతా వైఖరుల్
సారస్ఫారవచ: ప్రబంధములుగా సంక్రాంత దీప్తంబులై
సూరి ప్రస్తుతలీల నిత్యమును సంశోభించు నవ్వాక్కులన్.

దక్షత్వంబున ధర్మమార్గమున విద్వత్ స్తోత్ర పాత్రైక శ
క్తిక్షాత్రంబున పాలనానిరతి జేకేసీ కళాశాల క
ధ్యక్షత్వంబున రోశయాఖ్యబుధు డత్యంతంబు శోభించె,తత్
దీక్షాంతిన్ వినుతైక పాత్రముగ బుద్ధిన్ దల్చెదన్ మాటికిన్.

ఆ మహానుభావుని బిడ్డలందరును స
మంచిత సుధీవిశేష సంపత్ ప్రతిభులు;
వారిలోన నాకాత్మీయుడై రహించు
రామరాజభూషణ సుధాధామమూర్తి

మేడసాని మోహన్
31/5/2007